01ATP16F_01ATP16F.qxd 16-09-2024 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 17 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

అనంతకు పగ్గాలతో వైసీపీలో జోష్

- కదిలి వస్తున్న పార్టీ శ్రేణులు - ఆత్మీయ సత్కారాల వెల్లువ

అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న బొమ్మనహాళ్ మండల వైసీపీ నేతలు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా సీనియర్ నేత అనంత వెంకటరామిరెడ్డికి పగ్గాలు అప్పగించడంతో వైఎస్ఆర్ సిపిలో జోష్ పెరిగింది. ఇటీవల వైసీపీ నూతన అధ్యక్షునిగా సుదీర్ఘ రాజకీయ గుర్తింపు కలిగిన నేత అనంత వెంకటరామిరెడ్డికి పార్టీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా అధ్యక్షునిగా నియమించారు. జిల్లాలో నాలుగు పర్యాయాలు ఎంపిగా, ఒకసారి ఎమ్మెల్యేగా పని చేసిన అనంత వెంకటరామిరెడ్డికి జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ ప్రతి గ్రామంలోనూ వ్యక్తిగత పరిచయాలు కలిగి ఉన్నారు. గతంలో ఎంపిగా చేసిన అభివృద్ధి పార్టీ నేతలకు అండగా ఉన్న తీరుతో ప్రతి నియోజకవర్గంలోనూ తనకంటూ వ్యక్తి గత అభిమానులను కలిగి ఉన్న వ్యక్తిగా అనంత వెంకటరామిరెడ్డి గుర్తింపు పొందారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్ష పదవిని క్లిష్ట పరిస్థితుల్లో చేపట్టినప్పటికీ గతంలో ఉన్న పరిచయాలతో పాత తరం నేతలతో పాటు కొత్త తరం నేతలు కూడా ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి అనంత వెంకటరామిరెడ్డిని కలిసేందుకు వస్తున్నారు. ఆయా నియోజకవర్గాలలో పరిస్థితులను అడిగి తెలుసుకుంటూనే గతంలో ఉన్న సానిమిత్యాన్ని వారితో ఈ సందర్భంగా రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. అనంత వెంకటరామిరెడ్డికి పదవితో రెండు జనరేషన్ల నేతలు కలిసి పని చేసే అవకాశం నియోజకవర్గంలో కనిపిస్తోంది. రాజకీయాలకు దూరంగా ఉంటున్న నేతలు సైతం అనంత వెంకటరామిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ కోసం పని చేసేందుకు ముందుకు వస్తుండటంతో పార్టీ నేతల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. అంతేకాకుండా త్వరలోనే జిల్లా స్థాయి సమావేశంతోపాటు నియోజకవర్గ స్థాయి సమావేశాలను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా అందరి సహకారంతో పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దామని ఈ సందర్భంగా తనని కలిసేందుకు వస్తున్న నేతలను ఆయన చర్చిస్తున్నారు. ఏది ఏమైనా వైఎస్ఆర్‌సిపికి అనంత వెంకటరామిరెడ్డి పూర్వ వైభవం తీసుకొస్తారని పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అనంత వెంకటరామిరెడ్డి ఒక్కరే పార్టీని నడపగలరని, పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి సైతం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని సీనియర్‌నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- భౌతిక దాడులు జరగకుండా ప్రత్యేక రక్షణ - మంత్రులు, ప్రజా ప్రతినిధుల హామీ

పుట్టిన రోజు కేక్ కట్ చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

పుట్టపర్తి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

తమ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి అభ్యున్నతి కోసం తమ వంతు కృషి చేస్తామని మంత్రులు సత్యకుమార్ యాదవ్, ఎస్.సవిత, ఎంపి బి.కె.పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తదతరులు సంయుక్తంగా హామీ ఇచ్చారు. సోమవారం పుట్టపర్తిలోని సాయిఅరామం నందు శ్రీసత్యసాయి జిల్లా ఎపియుడబ్ల్యూజె అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎపియుడబ్ల్యూజె మహాసభకు వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. వారితో పాటు రాష్ట్ర ఎపియు డబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, కర్నూలు అధ్యక్షులు నాగరాజు, తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఎపియుడబ్ల్యూజె అనంతపురం అధ్యక్షులు ప్రభాకర్, ఈఎస్‌రాజ్, పయ్యావుల ప్రవీణ్, ఐజెయు సభ్యులు శ్రీనివాసులు, శ్రీసత్యసాయిజిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలనుయూనియన్ పెద్దలు సభదృష్టికి తీసుకురాగా స్పందించిన మంత్రులు, ప్రజా ప్రతినిధులు వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తాని హామీ ఇచ్చారు.

గత 5యేళ్ళలో కేసులతో భయపెట్టించారు

- ఎస్.సవితమ్మ, రాష్ట్ర బి.సి., చేనేత,జౌళి శాఖల సంక్షేమ మంత్రి

గత 5 యేళ్ళ కాలంలో రాష్ట్రంలో ఒక నరరూప రాక్షసుడిలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలను భూస్థాపితం చేసే ప్రయత్నం చేశారు. తనతో సహా ఎంతో మంది జర్నలిస్టులపై కూడా కేసులు పెట్టిన పాపం వైసిపి ప్రభుత్వం మూటకట్టుకుంది. మీరందరూ ఎన్‌డిఎ ప్రభుత్వం వస్తేనే ప్రజలకు మంచి జరుగుతుందని గుర్తించడం వల్లే నేడు అధికారంలోకి వచ్చాం.అలనాడు రాష్ట్రం విడిపోయిన గడ్డుపరిస్థితుల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జర్నలిస్టుల సంక్షేమానికిఎంతో చేశారు. జర్నలిస్టులను ఎన్‌డిఎ ప్రభుత్వం ఎప్పుడూ ప్రత్యేక గౌరవం ఇస్తూ వస్తోంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారాలోకేస్, డిప్యూటీ సిఎం పవన్‌కళాణ్‌లతో పాటు మేమంతా జర్నలిస్టులను మాకుటుంబ సభ్యులుగా భావిస్తున్నాం. వర్కింగ్ జర్నలిస్టులపై ఎలాంటి భౌతిక దాడులు జరగకుండా ప్రత్యేక కమిటీ రూపొందించేలా కలెక్టర్, ఎస్‌పిలతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ప్రెస్‌క్లబ్‌నిర్మాణానికి మా సహకారం అందిస్తాం. జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణాన్నికూడా చేపట్టేలా ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం తప్ప గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. జర్నలిస్టుల వెల్ఫేర్ ఫండ్‌కు లక్షా నూట పదహార్లు ప్రకటిస్తున్నా. అలాగే ఇటీవల గుండెపోటుతో మరణించిన టివి-5 కెమెరా మెన్ శేఖర్ కుటుంబానికి లక్ష రూపాయల సాయం అందిస్తా.

అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు

- సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి

సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి, డైరెక్టర్ల సహకారంతో రాష్ట్రంలోని ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ సౌకర్యంతో పాటు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ ఫలాలు అన్ని అందేలా చర్యలు తీసుకుంటాం. హెల్త్ కార్డులు జర్నలిస్టులకు పూర్తి స్థాయిలో వర్తించేలా ప్రత్యేక కమిటీ వేసి చర్యలు తీసుకుంటాం.రాష్ట్రంలో 12 వేల మంది జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాము. పాత్రికేయులు కూడా పత్రికా రంగంలో జవాబుదారిగా ఉండాలి. ప్రతి కూల వార్తలు రాసేటప్పుడు సమగ్ర సమాచారాన్ని సేకరించిన తరువాతే ప్రజలవరకు చేరవేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గత ప్రభుత్వం నాలుగేళ్ళ కాలంలో 25% పనులు కూడా పూర్తి చేయలేదు. మెడికల్ కళాశాలల నిర్మాణంలో కేవలం 16% బిల్లులు మాత్రమే జగన్మోహన్ రెడ్డి చెల్లించడం చూస్తే ఆయనకు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమౌతుంది. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను నిర్మిస్తామని ప్రగల్భాలు పలికి నిర్లక్ష్యధోరణి ప్రదర్శించారు. తద్వారా ఫేస్-2 క్రింద చేపట్టిన 5 మెడికల్ కళాశాలలైన మదనపల్లి, ఆదోని, మార్కాపురం, పులివెందుల, పాడేరు వైద్యకళాలకు ఒక్కోక్కటి 150 సీట్లు చొప్పున 750 సీట్లు అదనంగా కల్పించేందుకు వైద్యఆరోగ్యశాఖ కసరత్తు చేయగా గత ప్రభుత్వం నిర్వాకం వల్ల జాతీయ వైద్య కమీషన్ ఈ యేడాది జూన్ 24వ తేదిన తనిఖీలు చేసి అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ క్రమంలో గిరిజన ప్రాంతమైన పాడేరు మెడికల్ కళాశాలనైనా మంజూరు చేయాలని, తమ న్ని సౌకర్యాలు కల్పిస్తామని నచ్చచెబితే ఆకళాశాలకు లెటర్‌ఆఫ్ పర్మిషన్ మంజూరుచేశారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశ పెడుతున్నసంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా జర్నలిస్టులు కృషి చేయాలి.జర్నలిస్టుల వెల్ఫేర్ ఫండ్‌కు లక్షా నూట పదహార్లు ప్రకటిస్తున్నాను.

అనంతపురం జిల్లాకు క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు చేయండి

- చిన్న పిల్లల కోసం అంబులెన్స్ సౌకర్యం కల్పించండి

- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు పరిటాల సునీత విజ్ఞప్తి

- ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న పరిటాల సునీత

ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటీవల క్యాన్సర్ బాధజతులు ఎక్కువగా కనిపిస్తున్నారని, వాటి కోసం ప్రత్యేకంగా క్యాన్సర్ ఆసుపత్రిని కేటాయించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అనంతపురం రూరల్ మండలం పాపంపేట ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన సన్ రే ఎస్.వి.ఆర్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ ఇతర నాయకులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సత్యకుమార్‌యాదవ్ జన్మదిన వేడుకల్లో సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ప్రజల అనారోగ్యం దృష్ట్యా ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు ప్రైవేటు ఆసుపత్రుల సేవలు కూడా అవసరం అన్నారు. అయితే ప్రైవేటు ఆసుపత్రుల వారు వ్యాపార కోణంలో కాకుండా ప్రజలకు సేవ చేస్తున్నామన్న భావంతో ఉండాలని సూచించారు. మరోవైపు ఇటీవల జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా క్యాన్సర్ బాధితులు కనిపిస్తున్నారని, ఇలాంటి వారు మెరుగైన వైద్యం కోసం మహా నగరాలకు వెళ్లాలంటే చాలా ఖర్చు భరించాల్సి వస్తోందన్నారు. అందుకే జిల్లాకు ప్రత్యేకంగా క్యాన్సర్ ఆసుపత్రిని కేటాయించాలని మంత్రి సత్యకుమార్‌ను కోరారు. మరోవైపు చిన్న పిల్లలకు మెరుగైన వైద్యంకోసం బెంగుళూరు, హైదరాబాద్ వెళ్లాలంటే సరైన వైద్య పరికరాలు ఉన్న అంబులెన్స్‌లు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. అందుకే ప్రభుత్వమే అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సత్యకుమార్ కూడా సానుకూలంగా స్పందించారు.

కేక్ కట్ చేస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్

సమస్యల పరిష్కారానికి మా వంతు కృషి చేస్తాం

- ఎం.ఎస్.రాజు, మడకశిర ఎమ్మెల్యే

'గత ప్రభుత్వంలో జర్నలిస్టు సోదరుకు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టులు సైతం అగౌరవ పరచబడ్డారు. గత ప్రభుత్వ పెద్దలు,మంత్రులు దగ్గరకు వెళ్ళిన ఎలాంటి ప్రయోజనం లేని పరిస్థితులు ఉన్నాయి.అయితే ప్రస్తుత ఎన్‌డిఎ ప్రభుత్వంలో ప్రజాస్వామ్య పాలన అనేందుకు నిదర్శనంగా ఇలాంటి సభ నిర్వహించుకోవడమే పెద్ద ఉదాహరణ. మంత్రులు సత్యకుమార్, సవితమ్మల సహకారంతో మేము ముఖ్యమంత్రి దృష్టికి మీ సమస్యలు తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తాం. నిరుపేద కుటుంబ నేపథ్యం నుండి వచ్చి, దళిత హక్కులకై పోరాడుతున్న నన్ను నాయకుడు చేసిన ఘనత మీడియా ప్రతినిధులదే. జిల్లా కేంద్రంలోనే జర్నలిస్టులందరికీ ఇళ్ళ పట్టాలు వచ్చేలా పెద్దలు కృషి చేయాలి.

జిల్లా కేంద్రంలో ఎంపి నిధులతో ప్రెస్‌క్లబ్ నిర్మాణం

- బి.కె.పార్థసారథి, హిందూపురం పార్లమెంట్ సభ్యులు

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం మంజూరు చేయడంతో పాటు ఎంపి నిధులతో ప్రెస్ క్లబ్ నిర్మిస్తాం. ఇలా ఒక వేదిక ద్వారా జర్నలిస్టుల కష్ట,సుఖాలను చర్చించడం సంతోషంగా ఉంది. గతంలో హిందూపురంలో ప్రెస్ క్లబ్ నిర్మించాం, పెనుకొండలోమంజూరు చేసిన అది పూర్తికాలేదు.దానిని కూడా పూర్తి చేసి ఇస్తాం. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా. మీడియా ప్రతినిధులకు రైల్వే పాస్‌లను అందించేలా రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్ళి తప్పనిసరిగా మంజూరయ్యేల కృషి చేస్తాను. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో జర్నలిస్టుల పాత్ర కీలకమైంది. మా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారు. మీకష్టసుఖాల్లో పాలు పంచుకుంటాం.

జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడింది తెలుగుదేశం ప్రభుత్వమే

- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి పాటుబడిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలియజేసుకుంటున్నా. గతంలో నేను ఐదు శాఖ లమందిగా ఉన్నప్పటికీ సమాచార శాఖకే అధిక ప్రాధాన్యత ఇచ్చా. 42 వేల మంది ఒకేసారి అక్రిడేషన్ సౌకర్యం కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే. జర్నలిస్టుల సమస్యలు నాకు తెలిసినంతగా ఎవరికీ తెలియదు. మనసావాచాకర్మన వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తా. ప్రతి యేటా జర్నలిస్టుల హెల్త్ స్కీంకు ప్రీమియం కడుతూ వస్తున్నా. ఈ యేడాది కూడా ప్రీమియం చెల్లించడం జరిగింది. వర్కింగ్ జర్నలిస్టులకు అతిముఖ్యమైంది ప్రమాద బీమా రూ.10 లక్షలుచెల్లించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అప్పట్లో కోస్తా జిల్లాలో ఒక వ్యక్తి చనిపోతే కేవలం మూడు రోజుల్లో రూ.12.5 లక్షలు అందించడం నాకు ఇంకా గుర్తుంది. అలాంటి పథకాలు మళ్ళీ పునరుద్ధరించేందుకు కృషి చేస్తా. అమడగూరు, నల్లమాడ, ఓడిసి అప్పట్లోనే ఇళ్ళపట్టాలు అందించా. జిల్లా కేంద్రంలో సాధ్యమైనన్ని ఇళ్ళ పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తా. సమాజానికి దశదిశ నిర్దేశించే శక్తి మీడియాకే ఉంది. జర్నలిస్టులు కూడా వాస్తవానికి దగ్గరగా ఉండే కథనాలే ప్రచురించాలి."

ధర్మవరం ప్రజల అభిమానం నా అదృష్టం

- నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం - మంత్రి సత్యకుమార్ యాదవ్

మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ యార్డు ఎదురుగా ఎన్డీఏ పార్టీ కార్యాలయంను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి జన్మదిన వేడుకలు ఎన్డీఏ కూటమిలో గల బిజెపి, జనసేన, టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ నా జన్మదిన వేడుకలు ఇంత సంబరంగా జరపడం నా అదృష్టంగా భావిస్తానని మంత్రి తెలిపారు. అనంతరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, బిజెపి కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్‌బాబు, బిజెపి నాయకులు సాకే ఓబులేసు, జింక చంద్రశేఖర్ అంబటి సతీష్, జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ గిరిరాజు,రవి, జింక రామాంజినేయులు తదితరులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి మాట్లాడుతూ.. నేడు నాకు ధర్మవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా అవకాశం ఇచ్చిన ప్రజలకు ఎన్డీయే కూటమి వారికి వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. నా జన్మదిన సందర్భంగా రక్తదాన శిభిరంలో దాదాపు 100 మంది రక్తదాతలు రావడం నా అదృష్టంగా భావిస్తానని, ఎంతో మందికి ఈ రక్తం పునర్జన్మ ఇస్తుందని తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడింది తెలుగుదేశం ప్రభుత్వమే

- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

అనంతరం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేకంగా చేయించిన కేక్‌ను కట్ చేసి తినిపించారు.

మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు మెమొంటోలు అందించి దుశ్శాలువలతో సత్కరిచడం జరిగింది.

ఆ మూడు సబ్ రిజిస్ట్రార్ పోస్టులకు తీవ్ర పోటీ...!

- విశ్వ ప్రయత్నాల్లో ఆ ఆరుగురు సబ్ రిజిస్ట్రార్లు - ఆ పోస్టు ఆ సబ్ రిజిస్ట్రార్‌కేనని ఓ ప్రజాప్రతినిధి హామీ?

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

తాజాగా జరుగుతున్న ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల్లో ఆ మూడు సబ్ రిజిస్ట్రార్ పోస్టులకు తీవ్ర పోటీ నెలకొంది. ఆరుగురు సబ్ రిజిస్ట్రార్లు ఆ పోస్టు తనకే కావాలంటూ ఎవరికి వారు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

అనంతపురం జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్-1, జాయింట్-2 అనే రెండు సబ్ రిజిస్ట్రార్ పోస్టులతో పాటు అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ పోస్టులకు రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్లు లేకపోవ డంతో ప్రస్తుతం ఆ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఆ కార్యాలయాల్లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లు ఇస్మాయిల్, టి.జి.రెడ్డిలకు ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రా ర్లుగా బాధ్యతలు అప్పగించారు. ఆ మూడు పోస్టులు ఖాళీ ఉండటం, జిల్లా కేంద్రంలోనే కార్యాలయాలు ఉండటం వలన తాజాగా జరుగుతున్న బదిలీల్లో ఆ పోస్టులు కోసం నలుగురు సబ్ రిజిస్ట్రార్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ఆ శాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. అందులో ప్రస్తుతం శింగనమల సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న యూనస్, కణేకల్లు సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న తాయన్న, కర్నూల్ జిల్లాలో ఆడిట్‌లో పనిచేస్తూ సెలవులో ఉన్న సబ్ రిజిస్ట్రార్ అలీ, అదే జిల్లాలో పనిచేస్తూ సెలవులో ఉన్న మరొక సబ్ రిజిస్ట్రార్ శ్రీరాములు, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ నాసిర్, ఆదోని సబ్ రిజిస్ట్రార్ రాజశేఖర్‌లు ఆ మూడు పోస్టులు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. సర్వీసులో సీనియర్ అయిన శింగనమల సబ్ రిజిస్ట్రార్ తనకే కావాలని, అందరి కంటే తానే సీనియర్‌నని అనంతపురం అర్బన్ సబ్ రిజిస్ట్రార్ పోస్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మిగిలిన ఐదుగురు సబ్ రిజిస్ట్రార్లు కూడా అనంతపురం అర్బన్ కార్యాయంలోని జాయింట్-1, జాయింట్-2 సబ్ రిజిస్ట్రార్ పోస్టులు, అనంతపురం సబ్ రిజిస్ట్రార్ పోస్టులకు బదిలీ దరఖాస్తుల్లో ఆప్షన్లు కూడా ఇచ్చినట్లు సమాచారం. అయితే ఆ ఆరుగురు సబ్ రిజిస్ట్రార్లలో ఒక సబ్ రిజిస్ట్రార్ తాను కోరుకున్న పోస్టు తనకే ఇప్పిస్తానని ఓ ప్రజాపతి తనకు హామీ కూడా ఇచ్చినట్లు ఆ శాఖలోని ఉద్యోగులు చర్చించుకోవడం గమనార్హం. అంతే కాకుండా పామిడి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తుర్ర రాధా రమణ కూడా పెనుకొండ సబ్ రిజిస్ట్రార్ పోస్టుకు, మిగిలిన సబ్ రిజిస్ట్రార్లు కూడా వారికి కావాల్సిన పోస్టులు కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ బదిలీల్లో ఎవరి ప్రయత్నాలు ఫలిస్తాయో, ఎవరి ప్రయత్నాలు విఫలం అవుతాయో వేచి చూడాల్సిందే.

అనంతపురం అర్బన్, రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

గార్మెంట్ పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువస్తాం 4 అయిల్ ట్రేడర్స్ కిరాణాషాపుల నిర్వాహకులు ఇష్టారాజ్యం

ఘనంగా మిలాది-ఉన్-నబీ వేడుకలు

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

మిలాది-ఉన్-నబీని జరుపుకుంటున్న ముస్లీం సోదరులు..

మండల కేంద్రంతో పాటు మండలంలోని సోమలాపురం, మలప నగుడి, పులకుర్తి తదితర గ్రామాల్లో సోమవారం మిలాది-ఉన్-నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, సోదరులు ఉదయాన్నే తలంటి స్థానాలు ఆటచరించి ఐఖ్యమత్యంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఆయన పాటలను పాడుతూ ఊరేగింపు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఖాసీంపీరా, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ ఊరేగింపులో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

రాష్ట్ర కార్యదర్శి ఎంపిక పట్ల హర్షం

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:



రాష్ట్ర కార్యదర్శి జి.పాతిరెడ్డి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా అనంతపురం జిల్లా నుండి జి.పాతిరెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అయితే కొందరు ఈ ఎంపికను విమర్శిస్తూ అనంతపురం జిల్లా శాఖపేరుతో విడుదల చేసిన పత్రికా ప్రకటనను ఖండిస్తున్నామని, రాష్ట్ర సబ్ కమిటిలో ఖాళీ అయిన పదవుల భర్తి పూర్తిగా రాష్ట్ర సంఘం నిర్ణయంలోనే జరుగుతుందని ఏపిటియుఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంలో జిల్లా శాఖల ప్రతిపాదన అవసరం లేదని, నిబంధనావళిలో ఆ విషయం స్పష్టంగా ఉందన్నారు. సదరు విషయం రాష్ట్ర సంఘం జిల్లాకు చెప్పినప్పటికి జిల్లా శాఖ రెండు పేర్లను రాష్ట్రసంఘానికి పంపించిందన్నారు. రాష్ట్ర సంఘం అత్యంత ప్రజా స్వామ్యయుతంగా జి.పాతిరెడ్డి అనే రాష్ట్ర కౌన్సిలర్లను రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసుకుందన్నారు. ఈ ఎంపికలో 24మంది కార్యవర్గ సభ్యులలో 18మంది పాతిరెడ్డి పేరుతో పెట్టిన ప్రతిపాదనను ఆమోదించారని, మిగిలిన ఆరుగురు ఏకాభిప్రాయం కోసం ప్రయత్నించమని మాత్రమే సూచించారన్నారు. కానీ వేరే పేరును ఏ ఒక్కరు కూడా పేర్కొనలేదన్నారు. సంఘ నియమ నిబంధనలను అతిక్రమించి అంతర్గత విషయాలను బహిరంగ చర్చకు పెట్టడం సరైనది కాదని తెలిపారు. రాష్ట్ర సంఘం జి.పాతిరెడ్డి ఎంపికను అత్యంత ప్రజాస్వామ్యయుతంగా, ఏపిటిఎఫ్ నిబంధనావళికి అనుగుణంగా నిర్వహించిందని ఆయన తెలియజేశారు.

ఎస్సైను సన్మానించిన ఎంఎంజెపి, ఎంఆర్‌పిఎస్ నాయకులు

గుమ్మఘట్ట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

ఎస్సైను సన్మానిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఈశ్వరయ్యను ఎంఎంజెపి, ఎంఆర్‌పిఎస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైని ఎంఎంజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు పిడి వన్నూరప్ప, ఆర్.కొత్తపల్లి గోవిందు, టిడిపి నాయకులు, బిఎస్పి నాయకులు ఉలిగప్ప, సిపిఎం నాయకులు దుర్గప్ప, కొల్లన్న, బిటిపి మంజునాథ, గుమ్మఘట్ట రమేష్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలతో, శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు.

ఇంటి పైకప్పు దెబ్బతింటే ఇంటికి నష్టం

ఓజోన్ పొర దెబ్బతింటే సమస్త భూ ప్రపంచానికి నష్టం....బిఎం.నాదల్

ప్రపంచ ఓజోన్ పొర రక్షణ దినోత్సవం

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

సామాజిక వేత్త బిఎం.నాదల్

శాస్త్రవేత్తలు చేసిన అధ్యయనాల ప్రకారం ఓజోన్ పొర క్షీణతకు కారణం మానవ కార్యకలాపాల వల్ల వాతవరణ కాలుష్యాల ప్రభావ ఫలితంగా ఓజోన్ పొరకు రంధ్రం ఎక్కువ పడినట్లయితే సూర్యుడి నుంచి అతినీల లోహిత కిరణాలు నేరుగా భూమ్మీదకు ప్రసరించి మానవజాతికి, సమస్త జీవజాతులకు ప్రమాదకరంగా మారుతాయని, ప్రపంచ ఓజోన్ పొర రక్షణ దినోత్సవం సందర్భంగా సామాజిక కార్యకర్త బిఎం.నాదల్ తెలిపారు. సోమవారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా ఓజోన్ పొరను నాశనం చేసు రసాయణాలు నియంత్రించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని, ప్రతిఒక్కరు మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, ఆక్సిజన్ పెంపునకు కృషి చేయాలని కోరారు. ఓజోన్ పొరకు హానికలించే వస్తువులను, రసాయనాలను వాడకుండా వాతావరణ కాలుష్యాన్ని హానికరమైన పనులు చేయకుండా ప్రకృతి వనరుల రక్షణకై పోరాటం చేయాలన్నారు. ఓజోన్ పొర రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పర్యావరణ పరిరక్షణ ప్రకృతి నియమాలకు కట్టుబడి ఉండాలని ఆయన సూచించారు.

ఘనంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

రాయదుర్గం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

పట్టణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం 10గంటల సమయంలో పట్టణంలోని బళ్ళారి రోడ్డులో ఉన్న దర్గా నుండి భారీ ఊరేగింపు చేపట్టారు. మక్కా మసీదు నమూనాలతో జెండాలు చేతపట్టి ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. మత పెద్దలు మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు వివరించి పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ ఊరేగింపు పట్టణంలోని కోట ప్రాంతం నుండి తేరుబజార్ మీదుగా బళ్ళారి రోడ్డు, వినాయక సర్కిల్, బళ్ళారిరోడ్డు, పాతబస్టాండ్, లక్ష్మిబజార్, కణేకల్లు రోడ్డు మీదుగా శాంతినగర్‌లో ఉన్న దర్గా వరకు చేరుకుంది. ఈ ఊరేంపులో చిన్నారు, వృద్దులు సైతం ఆ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్బన్ సీఐ జయానాయక్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా గట్టి చర్యలు తీసుకున్నారు.

ప్రపంచ శాంతి కొరకు అవతరించిన మహమ్మద్ ప్రవక్త ముర్షద్ పీర్ ఖాద్రి...

కణేకల్లు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

మిలాదిన్ నబీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

ప్రపంచ శాంతి కొరకు అవతరించిన మహమ్మద్ ప్రవక్త అని దివాన్ పీరా దర్గా ముర్షద్ పీర్ ఖాద్రి అన్నారు. మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు అయిన మిలాద్ ఉన్ నబీ సందర్భంగా దిగువగేరి మసీదు నుండి వందలాది మంది ముస్లిం సోదరులు మద్య మహమ్మద్ ప్రవక్త కేశాలను జెండాని ఊరేగిస్తూ దివాన్ పీరా దర్గా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం దివాన్ పీరా దర్గాలో మహమ్మద్ ప్రవక్త కేశాలను భక్తుల దర్శనార్థం ప్రదర్శనకు పెట్టారు. రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఈ వేడుకల్లో పాల్గొని కేకుకట్ చేసి ప్రత్యేక ప్రార్థన చేశారు. ఏర్పాటుచేసిన సమావేశం నందు ముర్షద్ పీర్ ఖాద్రి మాట్లాడుతూ ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం ప్రవక్త మహమ్మద్‌ను విశ్వశాంతి కోసమే అల్లాహ్ నియమించారని అన్నారు. ఆ ప్రవక్త జన్మదినం రోజున ఈద్ ఏమిలాద్ ఉన్ నబీ పండుగను జరుపుకుంటామన్నారు. ముస్లింలందరూ అత్యంత పవిత్ర గ్రంథంగా భావించే ఖురాన్ గ్రంథంలో వీటి గురించి తెలిపారన్నారు. మహమ్మద్ ప్రవక్త 570లో రబ్బి అవ్వల్ 12వ రోజున మక్కాలో జన్మించారని అన్నారు. మహమ్మద్ ప్రవక్త సౌదీ అరేబియాలోని క్రీస్తు శకం 570లో పుట్టాడని, 632సంవత్సరంలో తన తోటి శ్వాస విడిచినట్లు చరిత్ర తెలుపుతుందన్నారు. మిలాద్ ఉన్ నబీ పండుగ రోజున ముస్లింలందరూ మసీదు ఇతర ప్రాంతాలలో ప్రార్థనలు చేస్తారన్నారు. కురాన్ పట్టణం మసీదులో ప్రసంగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫకృద్దీన్ సాబ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనందరాజులు, కలేకుర్తి లాలెప్ప, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

భూమి లేని నిరుపేదలకు భూములు పంపిణీ చేయాలి

కంబదూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ, జేఏసీ సంఘాల అధ్యక్షులు సాకే హరి

మండలంలో భూములు లేని నిరుపేదలకు భూములు పంపిణీ చేయాలని ఎస్సీ, ఎస్టీ జేఏసీ సంఘాల అధ్యక్షులు సాకే హరి డిమాండ్ చేశారు. సోమవారం కంబదూరు మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన తాలూకా అధ్యక్షుడు చెలిమప్ప, మండల అధ్యక్షులు డాబా రమేష్ కమిటీ సభ్యులతో కలిసి భూ సమస్యలపై మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల భూములు చాలా మంది అన్యాయంగా ఆక్రమించుకుంటున్నారని వాటిని వెంటనే విడిచి పెట్టాలన్నారు. అదే విధంగా మండలంలోని పలు గ్రామాల్లో భూ సమస్యలు ఎన్నో ఎళ్లుగా పేరుకుపోయి ఉన్న వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు కంబదూరులోని సాకల రేవు వంక సమీపంలో భూములు కొనుగోలు పేరిట వంకలు వాగులను ఆక్రమించుకుంటూ అక్రమాలకు పాల్పడుతూన్నరని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో దొణతిమ్మ, కురాకులపల్లి గోపాల్, జక్కిరెడ్డిపల్లి నరసింహులు, ప్రతాప్, బాలు తిమ్మాపురం శివ, రాఘవ, రామాంజినేయులు, రామ్మోహన్, పెద్దన్న, హనుమంత రాయుడు, మద్దెల చెరువు రామాంజి, తిమ్మరాయుడు, యల్లప్ప, రామాంజినేయులు, నారాయణ దినకర్, రామదాసు, మారుతి, సోమన్న, నోవ, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

గుమ్మఘట్ట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

నేడు(మంగళవారం) జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు గుమ్మఘట్ట పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రమేష్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 1సంవత్సరం నుండి 19సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు 12170మంది ఉన్నారని, నులిపురుల నివారణకు అలెబేందాజోలు మాత్రలు మిగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మాత్రలు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో మరియు స్కూల్స్‌లో పిల్లలకు వైద్య సిబ్బంది వేసేందుకు ఏర్పాట్లు చేశామని డాక్టర్ సందేశ్ తెలిపారు. కావున ప్రజలు అందరూ సహకరించి పిల్లలకు నేడు ఆల్బదాజోలు మాత్రలను మిగించాలని సిహెచ్ఓ మురళిధర్ తెలిపారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

గుత్తి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

ముస్లింలు భారీ ర్యాలీ చేస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తి ఆర్ఎస్, గ్రామీణ ప్రాంతాల్లో సోమవారం ముస్లింల ఆరాధ్యదైవం మహమ్మద్‌ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి గంధోత్సవం నిర్వహించారు. సోమవారం పలు మసీదుల్లో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఖాజాబందేనవాజ్ దర్గా నుండి వేలాది మంది ముస్లింలు మక్కామదీనా నామూనాలతో భారీ ప్రదర్శన గావించారు. యారే తక్బీర్ అల్లాహ్ అక్బర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. గాంధీచౌక్ నుండి రాజీవ్‌సర్కిల్ మీదుగా కోట వరకు 4 కిలోమీటర్ల మేర ర్యాలీ కొనసాగింది. అదేవిధంగా గుత్తిఆర్ఎస్‌లో ముస్లింలు భారీ ప్రదర్శన గావించారు. ర్యాలీ కారణంగా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు సమన్వయంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

వెండి రథంపై వినాయకుని నిమజ్జనం

అమరాపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

వెండి రథంపై వినాయకున్ని ఊరేగిస్తున్న దృశ్యం

మండలంలోని ఆలదపల్లి గ్రామ పంచాయతీ కనకనపల్లి గ్రామంలో కంపేగౌడ యువక సంఘం ఆధ్వర్యంలో 2వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా వినాయకునికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి విగ్రహాన్ని ప్రత్యేక పూలతో అలంకరించిన వెండి రథంపై వుంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. కెంపెగౌడ యువక సంఘం సభ్యులు ఆధ్వర్యంలో భారీగా ఉత్సవాలు నిర్వహించారు. హాజరైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు లోకేష్ ఆధ్వర్యంలో ప్రసాదం వితరణ చేశారు. అనంతరం స్వామివారిని నిమజ్జనం చేశారు.

భగీరథ శివాలయానికి నూతన విగ్రహాలు -రిటైర్డ్ పిడి ఔదార్యం

హిందూపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

నూతన విగ్రహాలను అందించిన దాత

మున్సిపాలిటీ పరిధిలోని ఆటోనగర్‌లో నిర్మాణంలో వున్న భగీరథ శివాలయానికి రిటైర్డ్ పిడి అశ్వత్థప్ప 3 లక్షలతో దేవత విగ్రహాలను సోమవారం అందచేశారు. ఆలయ గౌరవాధ్యక్షులు కదిరప్ప, తదితరుల సమక్షంలో నందీశ్వర, నవగ్రహాలు, సుబ్రమణ్యస్వామి విగ్రహాలను ప్రత్యేక పూజల మధ్య అందించారు. ఈ సందర్భంగా దాతను, శిల్పకారుడు పాపానిస్వామిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పర (సగర) అభివృద్ధి కమిటీ ప్రతినిధులు రామప్ప, నరసింహప్ప, నారాయణస్వామి, మహేష్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న అంజనప్ప, రమేష్, మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రమేష్‌రెడ్డి

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్‌ను సోమవారం హిందూపురం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి మంత్రిని కలిసి మిఠాయిలు, పుష్పగుచ్చాలు అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి హిందూపురం పర్యటనకు రావాలని మంత్రిని ఆహ్వానించగా తప్పకుండా వస్తానని తెలిపారు.

వైభవంగా కళ్యాణోత్సవం

హిందూపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

ప్రత్యేక అలంకరణలో శ్రీఅనంత పద్మనాభస్వామి

కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని లేపాక్షి రోడ్డులో వెలసిన శ్రీఅనంత పద్మనాభస్వామి ఆలయంలో సోమవారం స్వామివారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీఅనంత పద్మనాభస్వామిని సతీసమేతంగా ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామివారికి ఉయ్యాల ఉత్సవంనిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్దసంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.

గుండె జబ్బు వారికి పెన్షన్ ఇవ్వండి రైతులకు భీమాను అమలు పరచండి

మడకశిర సెప్టంబర్ 16 ప్రభాతవార్త:

మంత్రి సత్యకుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న తలుపుల గంగాధర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గుండె జబ్బుతో బాధపడుతూ బైపాస్ సర్జరీ చేయించుకొన్న పేదవారు ఎంతో మంది ఉన్నారని వారికి సరైన వైద్యం అందక సర్జరీ అయిన తరువాత వారి జీవనోపాధికి మందుల ఖర్చులకు పెన్షన్ అందించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్‌కు బిజేపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు తలుపుల గంగాధర్ వినతి పత్రాన్ని అందించారు. పుట్టపర్తిలోని సాయి ఆరామంలో సోమవారం ఏపియూడబ్ల్యూజే కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సత్యకుమార్ కు తలుపుల గంగాధర్ గుండే బైపాస్ సర్జరీ చేయించుకొని మందులకు డబ్బులు లేక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని వారికి పెన్షన్ ఇవ్వాలని సరైన వైద్యం అందలేక ఇబ్బందులు పడుతున్నావారికి సరైన వైద్యం అందించాలని కోరారు. మామిడి చెట్లు గాలి వానలకు మరియు ఎన్నో రకాల వ్యాధులతో చెట్లు నాశనం అవుతున్నాయని ఆరైతులకు పంటల భీమా వర్తింపచేయాలని, పశువులు వివిధ రకాల వ్యాధులతో మరణిస్తూ ఉండడంతో పశువుల పెంపకం దారులు రోడ్డున పడుతున్నారని వారికి పశువుల భీమా వర్తింపచేసి వారిని ఆదుకోవాలని ఆయన కోరుతూ వినతిపత్రాన్ని అందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి పలువురికి తీవ్రగాయాలు

పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ప్రమాదానికి గురైన బోలేరో వాహనం దృశ్యం

మండల పరిధిలోని వీరజిన్నయ్యపల్లి సమీపంలో సోమవారం బోలేరో వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీ కొనడంతో ఒక వ్యక్తి మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు అందించిన వివరాల మేరకు పుట్టపర్తి నుండి బిలేరో వాహనంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఓడిసి మండలానికి తరలిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఘటన జరిగన వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, ఎస్ఐ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు అక్కడకు చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు. ఈ సంర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ ప్రమాదంలో డ్రైవర్ అశోక్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా, ఒకరికి తలకు తీవ్ర గాయాలయ్యాయని, ఇద్దరికి స్వల్పగాయాలు అయినట్లు తెలియజేశారు. గాయపడిన వ్యక్తులను హుటాహుటిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంపై సామాజిక తనిఖీ

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ పిడి సుధాకర్‌రెడ్డి

బెలుగుప్ప, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

సమావేశానికి హాజరైన సిబ్బంది

మండల కేంద్రంలోని కార్యాలయంలో 18వ విడత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిపి పెద్దన్న అధ్యక్షత వహించగా అనంతపురం అడిషనల్ పిడి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో 19 గ్రామ పంచాయితీలకు సంబంధించిన 2023-24 ఉపాధి హామీ పనులపై 15 రోజుల నుంచి సోషియల్ రీసెర్చ్ పర్సన్ లక్ష్మినారాయణ టీం గ్రామాలలో పని చేసిన పనులపై మొత్తాన్ని సోమవారం పిడికి అడిషనల్ పీడి సుధాకర్‌రెడ్డికి వివరాలను తెలియజేశారు. ఒక్కొ గ్రామం నుంచి వెళ్లిన అధికారి వారు చేపట్టిన పనుల గురించి గ్రామస్తులకు, అధికారులకు తెలియజేస్తూ ఈ సంవత్సరంలో రూ.6,87,709 రూపాయలు ఖర్చు అయిందని, పని ఏర్పాటు చేశారని టెక్నికల్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ తెలిపారు. అందులో భాగంగా ఈ గ్రామాల్లో పనులకు సంబంధించిన నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఒక చోట పనులను కల్పించి మరోచోట బిల్లులు చెల్లించారని అందుకుగాను రికవరీ రూ.17,23,358 రూపాయలు రికవరీ చేయాలని జిల్లా అధికారి ఆదేశించారు. అనంతరం టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పని చేస్తున్న అధికారులు 1,04000ను ఫైన్‌గా కట్టాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్ర, హౌసింగ్ ఏఈ సుధాకర్, ఎంపిపి పుష్పవతి, బెలుగుప్ప సర్పంచు సాలీబాయ్, నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద తిప్పయ్య, మల్లికార్జున, రాధాకృష్ణ, వెంకటనాయుడు, మాజీ ఎంపిపి, మాజీ వైస్ ఎంపిపి తిమ్మప్ప, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉరవకొండలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ పర్వదిన వేడుకలు

- జండాకు పూలమాలవేసి ప్రార్థించిన టీడీపీ నాయకులు

మిలాద్-ఉన్-నబీ సందర్భంగా పట్టణంలో జరిగిన ముస్లీంల భారీ ర్యాలీ దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ పర్వదిన వేడుకలు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఆసార్ ముబారక్ కట్టవద్ద నుండి జెండా ఊరేగింపు ప్రారంభమై పట్టణ వీధుల గుండా కొనసాగింది. క్లాక్ టవర్ సర్కిల్‌లో జండా ఊరేగింపులో పాల్గొన్న టీడీపీ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, కౌకుంట్ల రవి, అల్లాబకాష్, తాజుద్దీన్, వార్డు సభ్యులు యం.రామాంజినేయులు, యం.వరప్రసాద్, హెచ్.యూనస్, దాదు, షాహిద్, నిమ్మల ప్రసాద్, షేక్ నూర్ తదితరులు జండాకు పూలమాలవేసి మత పెద్దల ఆశీర్వచనాలు పొంది కళాకారుల విన్యాసాలను తిలకించారు. కాగా వందలాదిమంది ముస్లీంలతో సాగిన జెండా ఊరేగింపులో టాటా ఏస్

జండాకు పూలదండవేసి ప్రార్థిస్తున్న టీడీపీ నాయకులు

వాహనాల్లో ప్రత్యేకంగా తయారుచేసి ప్రదర్శనకుంచిన వివిధ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్థానిక క్లాక్‌టవర్ సర్కిల్‌లో ముస్లీం కళాకారుల ప్రదర్శించిన ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం జరుగగా సాయంత్రం అసార్ మకాన్‌లో భద్రపరిచిన మహమ్మద్ ప్రవక్త తల వెంట్రుకను (ఆసార్‌ను) ప్రదర్శించగా దర్శించుకున్న వందలాది మంది ముస్లీంలు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ సురేష్‌బాబు గట్టి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

నిత్యవసరాలు సరిగ్గా పంపిణీ చేయని ఎఫ్‌పీ షాపు డీలర్‌పై చర్యలు తీసుకోండి

- సీఎస్‌డీటీను కోరిన రూపానాయక్ తండా రేషన్‌కార్డు లబ్దిదారులు

ఉరవకొండ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

సీఎస్‌డీటీ సుబ్బలక్ష్మితో మాట్లాడుతున్న బంజారా నేత ఎస్.కె.కేశవనాయక్ తదితరులు

గ్రామంలో నిత్యవ సరాలను సక్రమంగా పంపిణీ చేయని ఎఫ్‌పీ షాపు డీలర్‌పై చర్యలు తీసుకోవాలని సీఎస్‌డీటీ సుబ్బలక్ష్మి కు వజ్రకరూరు మండలం రూపానా యక్ తండాకు చెందిన పలువురు రేషన్‌కార్డు లబ్దిదారులు కోరారు. ఎఫ్‌పీ షాపు డీలర్‌పై రేషన్‌కార్డు లబ్దిదారులు పలువురు పిర్యాదు చేసిన క్రమంలో విచారణ నిమిత్తం సోమవారం గ్రామానికి వచ్చిన సీఎస్‌డీటీ ఎఫ్‌పీ షాపుకు వెళ్లి విచారణ నిర్వహించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద ఎస్.కె.కేశవనాయక్ సమక్షంలో రేషన్‌కార్డు లబ్దిదారులు పలువురు సీఎస్‌డీటీ ముందు తమ గోడు వెల్లబోసుకున్నారు. తండాలో 600 రేషన్‌కార్డులు ఉండగా 300 కార్డులకు డీలర్ గత ఐదారు నెలలుగా ఉచితబియ్యాన్ని సక్రమంగా పంపిణీచేయకుండా పేదలకడుపు కొ

03ATP16_03ATP16.qxd 16-09-2024 PM 10:34 Page 1

ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన డిఎస్పీ

కదిరి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

ఎమ్మెల్యేకు దుశ్శాలువా కప్పుతున్న డిఎస్పీ శివనారాయణ స్వామి

కదిరి డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శివనారాయణస్వామి సోమవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా నమోదు చేసిన కేసుల పూర్వ పరాలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే గత ప్రభుత్వంలో కక్షసాధింపుతో నమోదైన అక్రమ కేసులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని తొలగించే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. సబ్ డివిజన్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు తీసుకుని అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే డిఎస్పీకి సూచించారు.

మిలాద్ ఉన్ నబి పర్వదిన సందర్భంగా
సాయి నగర్‌లో అన్నదాన కార్యక్రమం

అన్న వితరణ గావిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా సాయినగర్‌లోని మసీదులో సోమవారం మసీదు కమిటీ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా మైనార్టీ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాలార్ బాషా, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరిపూటి రమణ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మహ్మద్ ప్రవక్త ఆచరించిన విధానాన్ని ముస్లిం సోదరులు అందరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ, మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ జిల్లా మైనార్టీ అధికార ప్రతినిధి రజాక్ బూత్ అధ్యక్షులు రఫీ డివిజన్ అధ్యక్షులు చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

బండి పార్థసారథి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన టిడిపి నాయకులు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

బండి పార్థసారథి పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం ◄

అనంతపురం నగరానికి చెందిన తొగట వీర క్షత్రియ సంఘం మాజీ అధ్యక్షుడు బండి పార్థసారథి గండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం పట్ల అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సోమవారం ఎమ్మెల్యే సూచనల మేరకు పార్థసారథి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగారామ్, తెలుగ, మాజీ కార్పోరేటర్ ఉమా మహేశ్వరరావు, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని యాడికి, రాయలచెరువు, తదితర గ్రామాల్లో ముస్లింసోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మతపెద్దలు మాట్లాడుతూ అవినీతి, అక్రమాలు, మద్యపానం, జూదం, అశ్లీలం, అంటరానితనం, ఆడసంతానం హత్యలు, అత్యాచారాలు తదితర వాటిని నిర్మూలించాలనే మహోన్నత సంకల్పంతో మహమ్మద్‌ప్రవక్త బోధనలు అందరిని విశేషంగా ఆకట్టుకుని అందరిని ఆచరించేలా చేశాయన్నారు. సత్యం, ధర్మం, న్యాయం ఆచరిస్తూ ఆకలి దప్పులతో ఉన్న నిరుపేదలకు అన్నదానం నిర్వహించాలని తదితర ఉపన్యాసాలు మహమ్మద్‌ప్రవక్త బోధించినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా మీలాద్ ఉన్ నబి వేడుకలు

అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి

జమాఅతే ఇస్లామీ హింద్ అనంతపురం శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు నిర్వహించారు. మహిళా విభాగం ఆధ్వర్యంలోరాజీవ్‌కాలనీలో ఉన్న వృద్ధ, అనాథాశ్రమంలో వారికి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అఖిల పర్వీన్ మాట్లాడుతూ.. ముహమ్మద్ ప్రవక్త జన్మదినం రోజున మిలాద్‌ఉన్ నబి పండుగ జరుపుకుంటారని అన్నారు. భూ వాహనులపై కరుణ చూపండి, మీపై పైనున్న దేవుడు కరుణ చూపుతాడన్న ప్రవక్త సూక్తిని దృష్టిలో పెట్టుకుని జమాఅత్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ముహమ్మద్ ప్రవక్తను ఆదర్శంగా తీసుకుని పరుల పట్ల దయ చూపుతూ సేవలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగ సభ్యులు రెహనా, భాను, సల్మాన్, నునురత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ జన్మదినం

తనకల్లు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

ఊరేగింపు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

తనకల్లు మండల కేంద్రంలో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ స్టేట్ బ్యాంకు నుండి ప్రభుత్వ ఆసుపత్రి పురవీధుల్లో ముస్లిం సోదరీ సోదరులందరూ ఘనంగా ర్యాలీ నిర్వహించారు. మిలాద్ ఉన్ నబీని దేశవ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగఅని, ప్రతి ఒక్కరూ ఎదుటివారి పట్ల ప్రేమ, కరుణ కలిగి ఉండాలన్న మహమ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి సదా అనుసరణీయమన్నారు. నేడు ఆయన జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికి మిలాద్ ఉన్ నబీ ఒక్కరినొక్కరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ర్యాలీ అనంతరం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్ఐ వెంకటనారాయణ

అమడగూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కూడలి వద్ద ఎస్ఐ వెంకటనారాయణ సోమవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారుల ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆర్‌సిలు, లైసెన్స్‌లు, హెల్మెట్లు వుండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను వాహనాల్లో తరలించరాదని, అతివేగం ప్రమాదకరమన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. కర్ణాటక మద్యం అమ్మినా రవాణా చేసినా వారిపై చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసుకానిస్టేబుల్ విజయ్‌ప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సత్యకుమార్ పుట్టిన రోజు వేడుకలు

తనకల్లు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

రోగులకు బ్రెడ్లు, పాలు పంచుతున్న బిజెపి నాయకులు

హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సురేష్, గోపి, నరేష్ ఆధ్వర్యంలో బిజెపి జాతీయ కార్యదర్శి, ఏన్‌డిఏ కూటమి అభ్యర్థి, ధర్మవరం నియోజకవర్గం శాసనసభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పాలు, బ్రెడ్లు, పండ్లు అందించారు. ఈ కార్య క్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు ధార్మిక సెల్ కన్వీనర్ బాలాజీ, సురేంద్ర, జనసేన మండల ప్రధాన కార్యదర్శి నవీన్, తెలుగుదేశం నాయకులు చంద్రప్ప, వెంకటరమణ, నరసింహులు, ఓబుళేషు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి స్వచ్ఛత సేవా కార్యక్రమం

నల్లచెరువు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

ఎంపిడిఓ శకుంతల

మండల పరిధిలోని గ్రామాలలో స్వచ్ఛత సేవా కార్యక్రమం కింద ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రతి పంచాయితీలలో నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ శకుంతల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చాలా అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిని శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేయించడం జరుగుతుందని, స్కూల్లో, హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులకు ఎస్సే రైటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ తెలిపారు.

అన్నదాన కార్యక్రమం

పుట్లూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 48 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, బిజెపి శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

రక్తదానం చేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పట్టణ సిఐ సాయిప్రసాద్ పేర్కొన్నారు. మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా పట్టణంలోని పుట్లూరు రోడ్డులో వున్న దూదేకుల సేవా సంఘం అధ్యక్షులు పెయింటర్ బాష ఆధ్వర్యంలో సేవ హెల్త్ ఎడ్యుకేషన్ రక్త సొసైటీ సహకారంతో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో వున్న వారికి ప్రాణదానం చేసిన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాపనపల్లి కటాలప్ప, దూదేకుల సేవా సంఘం సెక్రటరీ కడియాల పెద్దహాజీ, ట్రెజరర్ డికె, హాసేన్, సభ్యులు సూర్య స్కూల్ బాబయ్య, పద్మవాణి హైస్కూల్ జి.నాగపీరయ్య, నేతాజీ స్కూల్ దస్తగిరి, రియల్‌ఎస్టేట్ వ్యాపారి అబ్దుల్‌రహమాన్, దోంగ్రీ గఫూర్, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని తాడిపత్రి పట్టణంలో సోమవారం ముస్లిం సోదరులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ మిలాద్ ఉన్ నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ ర్యాలీలో పెద్దఎత్తున ముస్లింసోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న రమేష్‌రెడ్డి

వేడుకల్లో పాల్గొన్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా రమేష్‌రెడ్డికాలనీలో సోమవారం జరిగిన వేడుకల్లో వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం మతపెద్దలు, ముస్లింసోదరులకు మిలాద్ ఉన్ నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

ఉచిత గుండె వైద్యశిబిరానికి విశేషస్పందన

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్టార్ ఆసుపత్రిలో సోమవారం మార్క్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అనంతపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గుండె వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యులు హాజరైన వారికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా గుండెదడ, గుండెనొప్పి, ఆయాసం, కళ్లు తిరగడం, గుండెలో మంట వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించారు. దాదాపు 140 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ ఆసుపత్రి మేనేజ్‌మెంట్ వైద్యసిబ్బంది, మార్క్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు పాల్గొన్నారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని రాయలచెరువు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతులు

యాడికి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని నిట్టూరు విద్యుత్‌సబ్‌స్టేషన్‌ను సోమవారం రైతులు ముట్టడించారు. పది రోజులుగా విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని ఆరోపిస్తూ రైతులు సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా రైతులు విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో బోర్ల కింద సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను సావదానంగా విన్న గుత్తి డిఇ రాజశేఖర్ సానుకూలంగా స్పందించారు. దీంతో రైతులు అక్కడి నుండి వెళ్లిపోయారు.

పంచముఖ కవచాలంకరణలో పరమేశ్వరుడు

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం పంచముఖ కవచాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పరమేశ్వరునికి పంచామృ తాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరి దేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

ఈ నెల 18న మూడు అన్న క్యాంటీన్లు ప్రారంభం

- పట్టణ ప్రాంతంలో పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యం : ఎమ్మెల్యే దగ్గుపాటి



గతంలో అన్న క్యాంటీన్ ఎమ్మెల్యే పరిశీలించిన ఫైల్ ఫోటో

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో అనంతపురం నగరంలో మూసివేసిన అన్నా క్యాంటీన్లను మళ్లీ తెరవబోతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ నెల 18వ తేదిన మూడు అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని ఆయన వివరించారు. ఓల్డ్ టౌన్‌లోని గుత్తిరోడ్డులో ఒక అన్న క్యాంటీన్, రైల్వే స్టేషన్ వద్ద ఒక అన్న క్యాంటీన్, బళ్లారి బైపాస్‌లో మరో క్యాంటీన్ ప్రారంభిస్తామని చెప్పారు. ఇప్పటికే క్యాంటీన్లకి సంబంధించిన అన్ని పనులు పూర్తయినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రతి పేదవాడికి ఆకలి తీర్చడమే అన్నా కా ంటీన్ ఉద్దేశం అని తెలిపారు.

గిరిజన సంప్రదాయాలకు ప్రతీక 'తీజ్' ఉత్సవాలు

సంప్రదాయ దుస్తుల్లో గిరిజన మహిళలు

ఉరవకొండ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

గిరిజన సంస్క్ృతి, సంప్రదాయాలకు తీజ్ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తున్నాయని బంజార సంఘం నేత ఎస్.కె.సుబ్రమణ్యం నాయక్ అన్నారు. వజ్రకరూరు మండలం రూపానాయక్ తండాలో 11 రోజులపాటు జరిగే తీజ్ ఉత్సవాలు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో జరుట్ల రాంపురం తండా, వెంకటాంపల్లి చిన్నతండా, పందికుంట తండా, కలగళ్ల తండాలకు చెందిన గిరిజనులు పాల్గొనగా బంజారా ప్రతినిధి వడితియా నర్సింగ్ నాయక్ నేతృత్వంలో యువతులు గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి గోదుమలు తేవడానికి తరలివెళ్లి వెదురు బుట్టలు ఎరువు పుట్టమన్ను, ఇసుకను సమకూర్చుకున్నారు. యువతులకు వారి సోదరులు తినుబండారాలు, మిఠాయిలను అందించారు. ఈనెల 26వ తేదీ వరకు యువతులు నియమాలు పాటిస్తూ నిష్ట, అత్యంత భక్తి ప్రపత్తులతో వ్యవహరిస్తారని గ్రామ పెద్దలు తెలిపారు. తాము వేసిన గొదుమ గంపలను 11 రోజులపాటు కాపాడుకోవాలని వారికి సూచించారు. సాయంత్రం మోదలు రాత్రంతా సంప్రదాయ నృత్యాలు చేస్తూ, పాటలు పాడుకొంటూ సంతోషంగా గడిపడంతో తండాలో కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం పెద్దలు ఎస్.కె.కేశవనాయక్, దాసునాయక్, మాజీ జెడ్పీటీసీ తులసినాయక్, మాజీ సర్పంచ్ సోమీబాయి, రామక్కబాయి, తండా నాయకులు సత్యభామ బాయి, చమేలాబాయి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహితలు బెంజిమన్, మల్లికార్జులకు ఘన సన్మానం

- సేవలను కొనియాడిన గాంధీ హరిజన హాస్టల్ కమిటీ

అవార్డు గ్రహితలు బెంజిమన్, మల్లికార్జులను ఘనంగా సన్మానించిన గాంధీ హరిజన హాస్టల్ కమిటీ బాధ్యుల దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధానం చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అవార్డు గ్రహిత బెంజిమన్, భారత సేవా రత్న అవార్డు గ్రహిత మల్లికార్జునను ఉరవకొండ గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సోమవారం ఘనంగా సన్మానించింది. పట్టణంలోని హాస్టల్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ బాధ్యులు ఇరువురిని షాలువాలుకప్పి పూలమాలతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నిస్వార్థంగా సమాజ హితం కోసం పనిచేయడాన్ని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో గాంధీ హరిజన హాస్టల్ కమిటీ అధ్యక్షులు యం.రామాంజినమ్మ, కమిటీ సభ్యులు పాల్తూరు ఆనందరాజు, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు అంకె తిప్పేస్వామి, గురుప్రసాద్, విరుపాక్షిచ సుధాకర్, నాగేంద్ర, గుర్రం జాషువా, అంధోని, గోవిందు, చిన్న అంజిని, ఎర్రిస్వామి, చంద్రశేఖర్, నాగేంద్ర, ఎల్లన్న, భీమక్రిష్ణ, రాము, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

పుట్లూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని గ్రామ పంచాయతీల్లో మంగళవారం నుండి స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడియో యోగానందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి రోజు నిర్వహించే కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, సర్పంచులు, ఇతర ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజలు, స్కూల్ పిల్లలు పాల్గొనాలన్నారు. ఇందులో భాగంగా ర్యాలీ, మానహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం చెత్త అనేది ఎక్కడ కూడా గ్రామంలో వేయకుండా ఖచ్చితంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి వెళ్లే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా అక్టోబర్ 2 వరకు ఒక్కొక్క అంశంపై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని కార్యక్రమాల వివరాలను ప్రతిరోజు ఆన్‌లైన్‌లో పంపాల్సి వుంటుందని ఎంపిడిఓ తెలియచేశారు.

04ATP16_04ATP16.qxd 16-09-2024 PM 10:35 Page 1

గార్మెంట్ పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువస్తాం

2014-19 మధ్య కాలంలో టిడిపి హయాంలో గార్మెంట్ పరిశ్రమ అభివృద్ధికి సహాయ సహకారలు అందించాం గార్మెంట్ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తాం... ఎమ్మెల్యే కాలవ రెడిమేడ్ గార్మెంట్ అసోసియేషన్ సభ్యులు వరద బాధితులకు రూ.3.20లక్షల చెక్కు విరాళం

రాయదుర్గం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:

రాయదుర్గం గార్మెంట్ పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకు వస్తామని, గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2014-19మధ్య కాలంలో పట్టణంలోని గార్మెంట్ పరిశ్రమకు ఎంతగానో అభివృధికి సహాయ సహకారాలు అందించామని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గుర్తు చేశారు. సోమ వారం పట్టణంలోని రెడిమేడ్ గార్మెంట్ అసోసియేషన్ కార్యా లయంలో రెడిమేడ్ గార్మెంట్ అసోసియేషన్ అద్యక్షుడు టంకశాల హనుమంతు సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన రెడిమేడ్ గార్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయం క్రింద ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.3.20లక్షల నగదు చెక్కును, రూ.15లక్షలు విలువచేసే ఐదు వేల జీన్స్ ఫ్యాట్లను ఎమ్మెల్యేకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గార్మెంట్ పరిశ్రమ కరోనా కష్ట కాలం నుండి సంక్షోభంలో పడిపో యిం దని పేర్కొ న్నారు. గార్మెంట్ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ నిధులతో మరింత అభివృ ద్ధికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. వ్యవసాయం తరువాత జీవ నోపా ధిగా ఉన్న గార్మెంట్ పరిశ్రమ అభివృద్ధిని చేసేందుకు బాధ్యత వహి స్తామ న్నారు. సక్రమంగా లేని టెక్స్ టైల్స్ పార్కు నిర్వ హణనను జీవనో పాధికి అభివృద్ధి పడేలా టెక్స్‌టైల్ పార్కును పూర్వవైభవం తీసుకు వస్తామన్నారు. గార్మెంట్ పరిశ్ర మలో ఉన్న వారికి ప్లాట్లు కూడా ఏర్పాటు చేసే విధంగా కృషిచేస్తా మన్నారు. గార్మెంట్ పరిశ్రమ బ్రతి కితే వేల కుంటుంబాలు బ్రతుకుతాయన్నారు. గార్మెంట్ పరిశ్రమను బ్రతికి ంచడానికి ప్రభుత్వం తరుపున ఎలాంటి సహాయ సహ కారాలైనా అందించ డానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జీన్స్ గార్మెంట్ రంగానికి విద్యు త్ రాయితీపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బాబుల దృష్టికి తీసుకెళు తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జీన్స్ గార్మెంట్ రంగం కష్టకాలంలో ఉన్న ప్పటికి వరద బాధితులపై చూపిన ఔదార్యానికి ఎమ్మెల్యే కాలవ శ్రీని వాసులు గార్మెంట్ అసోసియేషన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో గార్మెంట్ అసోసియే షన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాద్యక్షులు మురళి కృష్ణ, కోశాధికారి వెంక టేశులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాలువకు చెక్కును అందజేస్తున్న గార్మెంట్ అసోసియేషన్ సభ్యులు

ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కును విడుదల చేస్తున్న దృశ్యం

నెలవారి పదోన్నతులకై ఉద్యమిస్తాం : ఏపిటిఎఫ్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ జోనల్ సమావేశం అనంతపురం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో జోనల్ కార్యదర్శి సతీష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా అద్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ హాజరై ఇందులో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా నెలవారి పదోన్నతులు గత రెండు సంవత్సర కాలంగా ఇవ్వనందునే వేలాదిగా ఖాళీలు అలాగే ఉండడం దానికి పరిష్కారంగా ఉపాధ్యాయులను పని సర్దుబాటు పేరుతో ఇలాంటి ఆర్థిక సౌలభ్యం లేకుండా పని ఒత్తిడిని పెంచుతూ వేలాది మంది ఉపాధ్యాయులను అసంబద్ధంగా, అశాస్త్రీయంగా మండల స్థాయిలో జరిగిపోవాల్సిన పని సర్దుబాటు ప్రక్రియని రాష్ట్ర కేంద్రీకృతంగా చేయడం వల్ల అనేక మంది ఉపాధ్యాయులు ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయులు ఎంతో మానసిక ఆందోళనకి గురి అయ్యేలా ప్రక్రియని అసంపూర్తిగానే బలవంతంగా క ఒనసాగించడం నేటికీ కూడా పరిష్కారం కానీ అనేక సమస్యలతోనే బలవంతంగా సుదూర ప్రాంతాలకు వారిని తరలించడం జరిగింది. ఈ నిర్ణయాన్ని ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. నిబంధనల మేరకు పని సర్దుబాటు 8 కిలోమీటర్ల లోగా ఉండాలని స్పష్టంగా ఉన్నప్పటికీ డివిజన్ పేరుతో దూర ప్రాంతాలకి ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కావున వెంటనే ప్రభుత్వం నెలవారి పదోన్నతులు చేపట్టాలని అలా కాని ఎడల దశల వారి ఉద్యమాన్ని చేపడతామని ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌సి రాజుద్దీన్ మాట్లాడుతూ.. పిఎఫ్‌లోన్లు పార్ట్ ఫైనల్‌లు ఏపిజేఎల్ఐ సెటిల్‌మెంట్లు దాదాపు రెండు సంవత్సరాల నుండి ఎండింగ్‌లో ఉన్న ఏఆర్జి డ్ లీవులు పెండింగ్‌లో ఉన్న బకాయిలు తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని గ్రామీణ విద్యా రంగం పట్ల విఘాతం కలిగించేలా ప్రమాదకరంగా ఉన్నటువంటి జీఓ 117ని రద్దు చేయడమే విద్యారంగంలోని అనేక సమస్యలకి పరిష్కా ంమని పదవ తరగతి చదువు తున్నటువంటి విద్యార్థులకు ఇంత వరకు కూడా వాళ్లు ఏ మెడియంలో పరీక్ష రాయాలి ఏం మీడియంలో చదువు కోవా లి అనేటువంటి స్పష్టత లేకుండా నేటికీప్రభుత్వం విద్యా ర్థులను గందరగో ళానికి గురి చేస్తుందని వెంటనే ప్రభుత్వం తెలుగు మీడియంలో పరీ క్షలు రాయడానికి ఉత్తర్వులు ఇవ్వాలని మధ్యంతర భృతిని ప్రభుత్వం వెం టనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహా దారు బి వెంకటేషులు, రాష్ట్ర కౌన్సిలర్ జివి.రమణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, జిల్లా నాయకులు చిదంబర రెడ్డి మహేష్, ఓబులేసు, ఆంజినయులు, రాప్తాడు ఓబులేసు, హిమగిరి, ప్రసాద్ అడవి రాజు, గురుమూర్తి అక్కులన్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

అయిల్ ట్రేడర్స్ కిరాణాషాపుల నిర్వాహకులు ఇష్టారాజ్యం

- నిపుణుల అంచనా వేయకముందే వంటనూనే విక్రయాల బంద్ - మరుసటిరోజే అమాంతం ఆయిల్ ధరలు పెంచి విక్రయాలు - మామూళ్ల మత్తులో చోద్యం చూస్తున్న సేల్స్ టాక్స్ అధికారులు

పామిడి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

పామిడిలో కిరాణాషాపులు ఆయిల్ ట్రేడర్స్ నిర్వాహకులు సిండికేట్‌గా ఏర్పడి వంట నూనే ధరలను విపరీతంగా పెంచి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని 20 శాతంపెంచటం సన్ ఫ్లవర్, సోయాబీన్, రీఫైండ్ పామాయిల్‌పై ఇంపోర్ట్ ట్యాక్స్ 12.5 శాతం నుంచి 35.5 శాతానికి చేరటం దేశంలో నూనె గింజల ధరలు క్షీణిస్తున్న నేపథ్యంలో రైతులకు ఆదుకునే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రభుత్వం వెల్లడించినట్లు ప్రచారమాధ్యమాల్లో ప్రచారం జరుగుతుండటం ఈ క్రమంలో ఇంపోర్ట్ ట్యాక్స్ పెంపుతో వంట నూనెల ధరలు కూడా పెరిగే అవకాశముందని నిపుణుల అంచనా వేస్తున్న తరుణంలో పట్టణంలోని కిరాణాషాపులు ఆయిల్ ట్రేడర్స్ నిర్వాహకులు ఒక్కసారిగా వంట నూనెల అమ్మకాలను నిలిపివేశారు. మరుసటిరోజే వంట నూనెల అమ్మాకాలను ప్రారంభించిన వారంతా ధరలు పెరిగాయంటూ కొత్త ధరలు ఇవేనని ఇష్టమైతే కొనండి లేదంటే వెళ్లిపోండంటూ కొనుగోలుదారులకు ఖరాఖండిగా చెబుతుండటంతో వంట నూనె నిత్యవసరం కావడం కారణంగా చేసేదేమిలేక కిరాణాషాపులు ఆయిల్ ట్రేడర్స్ నిర్వాహకులు చెప్పిన ధరలకే కొనుగోలు చేయక తప్పని పరిస్థితి అని కొనుగోలు దారులు వాపోతున్నారు.

మామూళ్ల మత్తులో జోగుతున్న సేల్స్ టాక్స్ అధికారులు, స్థానిక అధికార యంత్రాంగం, చోద్యం చూస్తు న్నారన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. ఇక్కడ స్థానికంగా కిరాణాషాపు ఆయిల్ ట్రేడర్స్ నిర్వహకులతో పరిచయాలు పెంచుకున్న సేల్స్ ట్యాక్స్ అధికారి తనిఖీ వస్తున్నట్లు ముందుగానే సమాచారం అందించి ఎక్కడో ఒక షాపులో కూర్చోవడం మిగిలిన షాపులు మూసివేశారంటూ మామూళ్ల దండుకుని నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారన్న విమ ర్శలు గుప్పు మంటున్నాయి. ఇకపోతే కిరాణా షాపుల్లో వస్తువుల ధరల్లో వ్యత్యాసం కొట్టొచ్చినటు ఉలకనిపిస్తుంది, పక్కపక్కన షాపుల్లోనే ధరల వ్యత్యాసం ఉండటంతో కొనుగోలుదారులు ఇదేమిటని ప్రశ్నిస్తే మీకిష్టమైతే కొనండి లేదంటే లేదని షాపుల నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానమి స్తున్నట్లు కొనుగోలు దారులు ఆవేదన చెందుతున్నారు. కిరాణాషాపులు ఆయి ల్ ట్రేడర్స్ ఫర్టిలైజర్స్ ఆటో మొబైల్స్ ఇతరాత్ర దుకాణాల్లో విక్రయి స్తున్న వాటిపై తయారీ దారులు చిరునామా తయారీ తేది నిఖర గరిష్ట ధరల ముద్రణ తప్పనిసరి కాగా అవేవీ లేకుండానే వ్యాపారులు క్రయ విక్రయాలు కొనసాగిస్తున్నారన్నది పలువురి వాదన. సిండికేట్‌గా ఏర్పడిన కిరాణ్యా షాపు లు ఆయిల్ ట్రేడర్స్ నిర్వహకులు వంట నూనె నిత్యావసర సరుకుల ధరలను పెంచి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కాసుల పంట పండించు కుంటుండగా కొనుగోలుదారుల జోబులకు చిల్లులు పడి లబోదిబో మంటు న్నారు. ఇప్ప టికైనా జిల్లా ఉన్నతాధజకారులు స్పందించి పట్టణంలో కిరా ణాషాపులు ఆయిల్ ట్రేడర్స్‌పై తనిఖీలను ముమ్మరం చేస్తూ సిండికేట్ వ్యవహారాన్ని రూపుమాపి ఇష్టారాజ్యంగా వ్యవహిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకుని ధరల నియంత్రణకు పటిష్టమైన చట్టాన్ని రూపొందిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

డ్వామా పిడిని రిలీవ్ చేసిన కలెక్టర్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా డ్వామా పిడిగా పని చేస్తున్న వేణుగోపాల్‌రెడ్డిని మాతృశాఖ అయిన జైలు శాఖకు బదిలీ చేస్తూ తాజాగా ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. ఆ జీవో మేరకు ఆ పిడిని రిలీవ్ చేస్తూ జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఇన్‌చార్జ్ పిడి బాధ్యతలు ఎవరికి అప్పగించలేదు. అదే కార్యాలయంలో ఏపిడిలుగా పని చేస్తున్న సుధాకర్‌రెడ్డి, శైలజాలలో ఎవరికో ఒకరికి మంగళవారం ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. అయితే ఎవరికి అప్పగిస్తారు అన్నది తెలియాల్సి ఉంది.

పీడీ పోస్ట్ కోసం పలువురు ప్రయత్నం : అనంతపురం జిల్లా డ్వామా పిడిగా పని చేస్తున్న వేణుగోపాల్‌రెడ్డి మాతృ శాఖకు బదిలీ కావడంతో ఆ పోస్ట్ కోసం పలువురు అధికారులు గత రెండు, మూడు నెలలుగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా పని చేస్తున్న (డిఎల్‌డివో) రామాంజినేయులు, వ్యవసాయ శాఖలో ఏడీగా పని చేస్తున్న అల్తాఫ్, డ్వామాలో ఏపిడిలుగా పని చేస్తున్న సుధాకర్‌రెడ్డి, శైలజ కూడా గత రెండు మూడు నెలలుగా పిడి పోస్ట్ కోసం తీవ్రంగా ప్రభుత్వాలు చేస్తున్నట్లు ఆ శాఖలో తీవ్ర చర్చ జరుగుతుంది. అయితే పిడి పోస్ట్ ఎవరిని వర్తిస్తుందో అన్నవిధి చూడాల్సిందే.

: పీడి వేణుగోపాల్‌రెడ్డి

నూతన సిఐ యుగంధర్‌కు సన్మానం

సిఐ యుగంధర్‌కు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

పామిడి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

పామిడి నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన యుగం ధర్‌ను సోమవారం పోలీస్‌స్టేష న్‌లో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, జనసైనికులు వడ్డే రాము, నక్కల రామాంజినేయులు, ఆయనను ఘనంగా సన్మానించారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరిస్తూనే వారి అభ్యు న్నతికి తోడ్పాటును అందించాలని కోరుతూ సిఐ యుగంధర్‌కు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రప టాన్ని అందజేశారు. పోలీసు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఈ క్రమంలో మా వంతు సహకారం అందిస్తామని జన సైనికులు వడ్డే రాము, నక్కల రామాంజి నేయులు సిఐ యుగంధర్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పి ఎస్ నాయకులు గంగాధర్, గవ్వల మంజునాథ్, మల్లేష్, శివ, అమర్‌నాథ్, కిట్ట, జనసైనికులు షేక్షావలి, సూర్య, సాయి, మాబు, బాషా, జిల్లు, సురేంద్రబాబు, వెంకటేష్, కొట్టాల రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడండి - ఎమ్మెల్యే కాలవ

కణేకల్లు,

సెప్టెంబర్ 16 ప్రభాతవార్త: కణేకల్లు మండల పరిధిలోని మాల్యం నుండి నాగేపల్లికి పోవు రహదారి లో హెచ్ఎల్సి కాలవ వంతెన రెండు రోజుల క్రితం కూలిపోయింది. కూలిన వంతెనను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ వీలై నంత తొందరగా ఈ వంతెనను నిర్మిం చాలన్నారు. అంతవరకు ఆ గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా హెచ్ ఎల్సి కాలువ ఎడమవైపు నుండి జేసిబి సహాయంతో ముళ్ల కంప చెట్లను తొలగించి గుంతలను సమానంగా చేసి రోడ్డుపై మట్టి తోలించి రోడ్డును యధావిధిగా ఇబ్బంది లేకుండా తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆనంద్‌రాజులు ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా హు టాహుటిన సొంత నిధులతో నైనా పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆనంద్‌రాజులు, చాంద్‌బాషా, బీటి రమేష్, హెచ్ఎల్సి డిఈ ముద్దిలేటి, అశోక్ కుమార్, కిష్టప్ప, శరబన్నగౌడ్, హనుమా పురం సర్పంచ్ జయరాంచౌదరి, లస్కర్ నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

కూలిపోయిన బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

ఘనంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

కోనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం

అనంతపురం రూరల్, సెప్టెంబర్16ప్రభాతవార్త:

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు జిల్లా ఉపాధ్యక్షులు,ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను నగరంలోని బిజెపి కార్యాలయంలో సీనియర్ నాయకులు,యూత్ లీడర్లు మండల నాయకులు, కార్యకర్తలు కలిసి ఆయనకు పుష్పగుచ్చాలు అందించి పుట్టిన రో జు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన వ్యక్తి రాష్ట్ర మంత్రిగా ఎదగడం ఎంతో సంతోషమన్నారు. పేద కుటుంబంలో జన్మించిన సత్యకుమార్ యాదవ్ అక్కడే ఆగిపోకుండా నిరంతరం కష్టపడుతూ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు నమ్మిన వ్యక్తిగా బిజెపిలోఎంతో క్రమ శిక్షణతో పని చేయడంతో ఆయన పని తీరు అందరి ఆశ్యర్యనికి గురిచేయడంతోనే బిజెపిలో ఎంతోమందికి ఆయన జీవితం ఆదర్శమని రాబోయే కాలంలో బిజెపి భవిష్యత్తు ఆనిముత్యము సత్యకుమార్ యాదవ్‌నే న్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి,గొంది అశోక్,మల్లిక,శాంతకుమార్,శివ,కాట మయ్య, ఆశావాది రవికుమార్,రఫి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం చేస్తున్న బిజెపి నాయకులు.

వైఎస్ జగన్‌పై కక్షతో విద్యార్థులకు అన్యాయం చేయవద్దు

- మెడికల్ సీట్లు వద్దనడం అప్రజాస్వామికం - వెన్నపూస రవీంద్రారెడ్డి

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని రీతిలో 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై కక్షతో మెడికల్ సీట్లు వద్దని, విద్యార్థులకు అన్యాయం చేయవద్దని కూటమి నేతలకు వైఎస్ ఆర్‌సిపి పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అద్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి సూచించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019 లో రాష్ట్ర వ్యాప్తంగా నాటి ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రూ. 8500 కోట్లతో 17 మెడికల్ కళాశాలల పనులను ప్రారంభించారన్నారు. 2024-25 ఏడాదిలోనే ఐదు మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తీసుకురాగా, రాయలసీమ నుంచి పులివెందుల, ఆధోని మెడికల్ కళాశాల లకు 300 ఇంటెక్ సీట్లు కలిగి ఉన్నాయన్నారు. పులివెందుల కళాశాలలో నేషనల్ మెడికల్ కమిషన్ 50 సీట్లు ఇన్‌టెక్‌తో అడ్మిషన్లు నిర్వహించమని, ఈఎంఈ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ సూచించిందన్నారు. అయితే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మంచి పేరు వస్తుందన్న కక్షతో రాష్ట్ర ప్రభుత్వం పులివెందుల కళాశాలను నడపలేమని రాత పూర్వకంగా తెలియజేస్తూ ఆ కళాశాలను లిస్ట్ నుంచి తొలగించడం దుర్మార్గకరమని విమ ర్శించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ పులివెందుల కళాశాలలో 3 నెలల కాలంలో ఎప్పుడైనా సందర్శించావా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. అదే విధంగా 2023లో మెడికల్ కళాశాలకు సంబంధించి స్టాఫ్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ జారీ చేసి కాలేజీని ప్రారంభించింది వాస్తవమా కాదా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సమాధా నంచెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆరు నెలల సహవాస దోషంతో జాతీయ పార్టీకి చెందిన సత్యకుమార్ పార్టీ సిద్దాంతాలు వీడనాడి టిడిపి సహవాసంతో సంకుచిత ధోరణితో మెడికల్ సీట్లను కోల్పో యేలా వ్యవహరిస్తూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అదే విధంగా పులి వెందులకే చెందిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి గోపాల్‌రెడ్డి తన ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న మెడికల్ కళాశాలకు కేటాయించిన 50 సీట్లను కూటమి నేతలు వద్దం టున్నా పట్టించుకోకుండా తన స్వప్రయోజనాలు, తన ఆర్థిక అక్రమ ధనా ర్జనపైనే దృష్టి కేంద్రీకరిస్తూ రాయలసీమ విద్యార్థులకు అన్యాయం చేస్తూ పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు. మెడికల్ విద్యార్థులకు న్యాయం జరిగేలా తమ పోరాటం కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. సమావేశంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

అంగరంగ వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు

- వాల్మీ గ్రీన్ గార్మెంట్ ఇండస్ట్రీలో వినాయకుని నిమజ్జనం వేడుకలు

అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో

వినాయక చవితి పండుగ సందర్భంగా పామిడి మండలం గజరాంపల్లి గ్రామంలో ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో రెండు చోట్ల వినాయ కులను ఏర్పాటు చేసి వేద పండితులచే పూజా కార్యక్రమం నిర్వహించి పరిశ్రమలో ఉన్నటువంటి ఉద్యోగులకు స్వామివారి కృపా కటాక్షాలు కలగాలని పూజా కార్యక్రమం వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత పెరు మాళ్ల మమతారెడ్డి, పెరుమాళ్ల జీవానందరెడ్డి నిర్వహించారు. ప్రతిరోజు పూజా కార్యక్రమం తొమ్మిది రోజులు నిర్వహించిన తర్వాత వినాయకుని నిమజ్జనం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గజరాంపల్లి గ్రామం నుంచి పొగరురు గ్రామం వరకు వాలీ గ్రీన్ గార్మెంట్ ఉద్యోగులు యువత మహిళలలు సాంస్కృతి నృత్యాలు కోలాహాలు చేసూ ఎంతో ఆనందంగా స్వామి వారిని ఊరేగింపుగా కొనసా గారు. ఈ కార్యక్రమం చూపరులకు ఆకర్షణీయంగా మారి చూపరులను ఆకట్టుకుంది. ఒక్కసారిగా వేయి మంది ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొ నడంతో కన్నుల పండుగ వాతావరణం నెలకొంది. పెరుమాళ్లజీవానందరెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేశామ న్నారు. అందులో భాగంగా ప్రతి ఒక్క కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ఆ శివపార్వతుల కుమారుడైన టువంటి వినాయకుని వేడుకున్నానన్నారు. తొమ్మిది రోజులు పూజా కార్యక్రమం నిర్వహించి 9వ రోజు వినాయకుని నిమజ్జనం నిర్వహించడం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొనడం ఫ్యాక్టరీలో ఉన్న టువంటి మహిళలు ఉత్సా హంతో కార్యక్రమంలో పాల్గొ నడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు.

వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

ఆరోగ్య వంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలించాలి - జిల్లా కలెక్టర్

అనంతపురం, సెప్టెంబర్ 16ప్రభాతవార్త ప్రతినిధి

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలోభాగంగా ఆరోగ్య వంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీ య నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం సెప్టెంబర్ నెల 17వ తేదిన నిర్వ హించాలని, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం రోజులలో డీ వార్మింగ్ చేయబడుని పిల్లలకు సెప్టెంబర్ 25వ తేదిలో జరిగే మాప్-ఆప్ రోజులో అల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రను వేయాలన్నారు. జి ల్లాలోని 1197 ప్రాథమిక పా ఠశాలలు, 189 ప్రభుత్వ యూపి స్కూల్స్, 358 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 25 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2,302 అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రైవేట్ ప్రాథమిక, యుపి, ఉన్నత పాఠశా లల్లో, జూనియర్ కళాశాలలు, ఐటిఐ పాలిటెక్నిక్, ఒకేషనల్ నర్సింగ్ కళాశా లల్లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిఎం అండ్ హెచ్ఓ డా.ఇబి.దేవి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.నారాయణస్వామి తెలియజేశారు.

మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

నియోజకవర్గపరిధిలోని ముస్లిం సోదరులందరికీ మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుభాకాంక్షలు తెలిపారు. సోవమారం జిల్లా కేంద్రంలోని ఎ